# చూడని మాట ....

రచన:
శ్రీ సుబ్బారావుశాస్త్రి

రామవరం చిన్న గ్రామం. ఆ గ్రామంలో లక్ష్మన్ గొప్పింటి యువకుడు. అతను చిన్నతనంలో బాగానే వుండేవాడు. కాని యావ్వనంరాగానే భయంకరమయిన కుష్ఠివ్యాధి వచ్చింది.

లక్ష్మణ్‌కి తండ్రిలేదు. తల్లిమాత్రంవుంది. తల్లి లక్ష్మణ్‌ని యెంతో గారాబంగా పెంచింది...

లక్ష్మణ్‌కి కుష్ఠివ్యాధి రావడానికి కారణం అతను చేసిన పాపాలే...! ఎన్నో ఘోర కృత్యాలు చేశాడు. ఎందరినో హింసించాడు, హీనంగా చూశాడు. బడిలో పంతులుగారిని ఏడిపించేవాడు.

ఒక రోజు పంతులుగారి పిలకని దారంతో కట్టి కుర్చీకి కలిపి కట్టేశాడు. పంతులుగారు కలియుగ కుంభకర్ణులు. ఆయనకి యింటి గంట అయ్యేంత పరకూ తెలివి రాదు—అయితే పంతులు నిద్రబోతని, యిలా చేస్తారా?— ఆ రోజు పంతులుగారు ఎంతో బాధపడ్డారు. సగం వెంట్రుకలు దారానికే వుండి పోయ్యాయి!

మరొకరోజు, మాష్టరు పిలకకి దారం కట్టినందుకు కొట్టారనే కోపంకొద్దీ, కుర్చీకి గుండు సూది గుచ్చిపెట్టాడు.—అయినా గొప్పింటి కుర్రాడవడం మూలాన్న, లక్ష్మీదేవిని చూసి ఏమీ అనలేకపోయారు.

లక్ష్మణ్ చిన్నతనంలో చాలాఅల్లరిచేశాడు. తూనీగలని పట్టి ధారంకట్టి ఎగురవేసేవాడు— చెరువుగట్టున పచ్చికమేసే అమాయికమయిన, సాధువులయిన, హిందూ పూజనీయమయిన ఆవులని కొట్టేవాడు...! లక్ష్మణ్ హింసించని జంతువంటూ లేదు.

ఎందరెందరో వైద్యులు వచ్చి చికిత్స చేసి చూశారు. కాని లాభంలేకపోయింది. వ్యాధి అంతకంతకూ ఎక్కువయింది.

ఒకసారి ఆ వూరుకి ఒక గొప్ప మహర్షి వచ్చేడని తెలిసింది లక్ష్మణ్‌కి. అతని దగ్గరకి వెళితే యేమయినా నయమవుతుందని గ్రహించాడు లక్ష్మణ్.

పళ్లూ, పువ్వులు మొదలయినవి తీసుకొని ఆయన దగ్గరకి బయలుదేరాడు లక్ష్మన్— ఆయనకి నమస్కరించాడు. మహర్షి పళ్లూ అవీ స్వీకరించిన తర్వాత తనొచ్చిన సంగతంతా చెప్పాడు.

'నాయనా; నీ కుష్ఠివ్యాధి పోవాలంటే మందులుగాని, మంత్రాలుగాని పనిచెయ్యవు. నువ్వు చేసిన పాపాలన్నీ పోవాలి...!' అన్నాడు మహర్షి.

'స్వామీ! పాపాలు పోవాలంటే పుణ్యకార్యాలు చెయ్యాలి...! ఈవూళ్లో రెండు దేవాలయాలు కట్టించాను. బీదలకి రోజూ ధాన ధర్మాలు చేయిస్తున్నాను...'

'అంత తొందరగా పాపం పోదునాయ్నా? దీనికి ఒక్కటే మార్గంవుంది. అది—' అంటూ ఆయన యేదో ఏకాంతగా లక్ష్మన్ చెప్పాడు.

తర్వాత ఋషి దగ్గర సెలవు పుచ్చుకొని యింటికి వెళ్లాడు లక్ష్మన్.—తల్లికి తన రహస్యం చెప్పాడు- ఆ రహస్యం యేమంటే, ఎవరయినా చూడకుండా యేదయినా ఒకరిమీద చెప్పినట్టయితే, అతను ఆ పని చేయకుండా వున్నట్లయితే, యితని పాపంలో ఆ చెప్పినవారికి సగం పట్టుకుంటుంది. అందుకని లక్ష్మన్‌ని తల్లిని బాధిస్తున్నట్టుగా నటించమని చెప్పాడు.

ఆమర్నాడు తల్లిని వేరుగా పూరిపాకలోకి పంపేశాడు లక్ష్మన్. రోజూ ప్రొద్దుటే ఆ పూరిపాకకి అందరూ చూస్తూవుండగా పెద్ద కొరడాతో వెళ్లేవాడు.

తర్వాత లోపల్నుంచి పెద్ద అరుపులు, కొరడా శబ్దం వినిపించేది. అంతా 'ఛీ...! దుర్మార్గుడు. తల్లినికూడా బాధిస్తున్నాడు...!' అంటూ తిట్టేవాడు. నిజానికి లక్ష్మన్ తల్లిని కొట్టడమే లేదు! పువ్వుల్తో పూజించి వస్తూండేవాడు. ఇక లక్ష్మన్‌ని పూరకే తిట్టేవారందరికీ లక్ష్మన్ చేసిన పాపంలో సగం పాపం పోతూ వుండేది.

కొద్దిరోజులో లక్ష్మన్ వ్యాధి తగ్గిపోయింది.—తిరిగి తల్లిని తన మేడలోకి తీసుకువచ్చి హాయిగా కాలంగడిపాడు.

బాలలూ! ఎప్పుడూ చూడని మాట చెప్పగూడదు. చేబితే వారి పాపంలో సగం మనకి వస్తూంది. విప్పచూడకుండా ఏమాట ఒకరిమీద చెప్పకండేం...!

